శ్రీ ప్లవ నామ సంవత్సరం

# వాతావరణం - పంటల ధరల విశ్లేషణ



ANGRAU

ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం

లాం, గుంటూరు - 522 034, ఆంధ్రప్రదేశ్.

## వ్యవసాయ మార్కెట్ ఇంటెలిజెన్స్ కేంద్రము :

మన స్వతంత్ర భారతావని వ్యవసాయ అభివృద్ధి చరిత్రను పరిశీలిస్తే, లోటు ఉత్పత్తి మరియు దిగుమతుల స్థాయి నుండి మిగులు ఉత్పత్తిగా వ్యయసాయ రంగం అభివృద్ధి చెందినది. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత గత 72 సంవత్సరాలుగా ఉత్పత్తి ఆధారిత వ్యవసాయమును చేయటం జరుగుచున్నది. పెరుగుతున్న జనాభాకనుగుణంగా ఆహార భద్రతను కలిపించటంలో వ్యవసాయ రంగం ప్రముఖ పాత్ర పోషిస్తుంది. గడిచిన కొన్ని సవత్సరాలుగా, పెరుగుతున్న సాగు వ్యయం వ్యవసాయదారుల నికర ఆదాయం పై ప్రతికూల ప్రభావం చూపుతుంది. దీనికి సరైన సాగు మరియు వ్యవసాయ మార్కెటింగ్ విధానాలు రైతులకు చేరకపోవడమే ముఖ్య కారణంగా చెప్పవచ్చు. రైతుల ఆర్థిక స్థితి పురోగాభివృద్ధికి ఖచ్చితమైన మార్కెట్ సమాచారం ఎంతగానో తోడ్పడుతుంది.

వ్యవసాయ మార్కెట్ పరిశోధనల ఆవశ్యకతను దృష్టిలో ఉంచుకొని ఆచార్య ఎన్. జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయములో వ్యవసాయ ఆర్థిక శాస్త్ర విభాగం, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, లాం, గుంటూరులో ప్రధాన వ్యవసాయ పంటల ముందస్తు ధరలను అంచనా వేయుటకు రాష్ట్రీయ కృషి వికాస్ యోజన వారి ఆర్థిక సహాయంతో వ్యవసాయ మార్కెట్ ఇంటెలిజెన్స్ కేంద్రం ఒక పరిశోధనా పధకంగా స్థాపించబడి, 2018-19 సంవత్సరం నుండి కార్యకలాపాలను సాగించుచున్నది.

### కేంద్ర ముఖ్య ఉద్దేశ్యాలు :

- రాష్ట్రంలోని ప్రధాన వ్యవసాయ ఉత్పత్తుల మార్కెట్ ధరలను వివిధ దశలలో నిరంతరం అంచనా వేయటం.
- రైతులకు మరియు మార్కెట్ భాగస్వాములకు విస్తారంగా ముందస్తు ధరల సమాచారం చేరవేయుట.
- రాష్ట్ర మరియు ప్రాంతాల వారీగా వ్యవసాయ ఉత్పత్తుల, వ్యాపార మరియు వర్తక సమాచారాన్ని విశ్లేషించి నివేదికలు తయారు చేయుట.

వ్యవసాయ మార్కెట్ ఇంటెలిజెన్స్ కేంద్రము, ఆచార్య ఎన్. జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రస్తుతం 11 రకాల ప్రధాన వ్యవసాయ ఉత్పత్తుల (వేరుశనగ, ప్రత్తి, మిరప, పసుపు, మినుము, కంది, పెసర, శనగ, మొక్కజొన్న, బెల్లం, మరియు జొన్న) మార్కెట్ అంచనా ధరలను నిరంతరంగా, వివిధ ధఫాలలో అంచనాలను తయారు చేసి రైతులకు అందించడం జరుగుతున్నది.

విత్తే ముందు రైతులు వివిధ పంటల ధరలను తెలుసుకోవటం వలన ఏ పంటకు ఏ ధర వస్తుందో తెలుసుకొని పంటల సరళిని తదనుగుణంగా నిర్ణయించుకోవటానికి అవకాశం ఉంటుంది. మార్కెట్ అంచనా ధరలు కోత ముందు తెలుసుకోవటం వలన రాబోయే నెల రెండు నెలల్లో ఏ ధర పలుకుతుందో తెలుసుకొని నిల్వ ఉంచుకోవాలా ? లేక అమ్ముకోవాలా ? అనే నిర్ణయం తీసుకోవడానికి వెసులుబాటు కల్పిస్తాయి.

శాస్త్రీయ పద్ధతులతో విశ్లేషించిన మార్కెట్ సమాచారాన్ని, వ్యవసాయ మరియు

మార్కెటింగ్ శాఖలలో నమోదు కాబడిన సుమారుగా 50 లక్షల వ్యవసాయదారుల ఫోన్ నంబర్లకి నిరంతరంగా వివిధ దశలలో ముద్రిత మరియు శ్రవణ సమాచారాన్ని తెలియజేయటంతో పాటు వివిధ వార్తా పత్రికలు, సమావేశాలు మరియు ప్రసార మాధ్యమాల ద్వారా చేరవేయటం జరుగుచున్నది. ఈ సమాచారమును వ్యవసాయ విశ్వవిద్యాలయ విస్తరణ విభాగాలకు, అన్నపూర్ణ కృషి ప్రసార సేవ (ఎ.కె.పి.ఎస్.) ప్రాజెక్టుకు ప్రభుత్వ వ్యవసాయ మరియు మార్కెటింగ్ శాఖల వారికి అందించడం జరుగుచున్నది. గడిచిన సంవత్సరానికి గాను ఈ కేంద్రం నాలుగు ముందస్తు మార్కెట్ ధరల సమాచార పత్రాలను ప్రచురించి రైతులకు సమాచారం చేరవేయడం జరిగింది. ఈ సమాచార ఖచ్చితత్వాని 85-93% గా ధృవీకరించటం హర్షనీయం.

ఈ కేంద్రం 2021-22 సంవత్సరపు ఖరీఫ్ కాలంలో సాగు చేసే వివిధ రకాలు పంటల ముందస్తు ధరలను పంట కోత సమయంలో ఏ విధంగా ఉండునో అంచనా వేయడం జరిగింది. ఈ ముందస్తు ధరలను అంచనా వేయుటకు రాష్ట్ర ప్రధాన పంటల ముఖ్య మార్కెట్లలోని 16 నుండి 28 సంవత్సరాల నెలవారీ మార్కెట్ ధరలను సేకరించి విశ్లేషణ చేయటం జరిగింది. ఈ విశ్లేషణ ఫలితాలను మరియు మార్కెట్ సర్వేలను అనుసరించి ఖరీఫ్ 2021-22 పంట కోత సమయంలో ప్రధాన పంటలకు ధరలు ఏ విధంగా ఉండునో ఈ క్రింది పట్టికలో ఇవ్వడం జరిగినది.

| క్ర.సం | పంటలు | అంచనా ధరలు (క్వి. / రూ.) | అంచనా ధరలు వర్తించు సమయం |
|---|---|---|---|
| 1. | ప్రత్తి | 5,300-5,800 | నవంబరు - డిసెంబరు, 2021 |
| 2. | మిరప (సాధారణ రకాలు) | 7,500-10,300 | ఫిబ్రవరి - మార్చి, 2022 |
| | మిరప (ప్రత్యేక రకాలు) | 12,500-14,800 | |
| 3. | పసుపు (కాయలు) | 7,300-7,500 | ఫిబ్రవరి - మార్చి, 2022 |
| | పసుపు (కొమ్ములు) | 7,600-8,000 | |
| 4. | మొక్కజొన్న | 1,650-1,850 | అక్టోబర్ - నవంబరు, 2021 |
| 5. | జొన్న | 2,200-2,400 | అక్టోబర్ - నవంబరు, 2021 |
| 6. | కందులు | 5,700-6,200 | ఫిబ్రవరి - మార్చి, 2022 |
| 7. | మినుములు | 6,200-6,500 | అక్టోబర్ - నవంబరు, 2021 |
| 8. | పెసలు | 6,550-6,800 | అక్టోబర్ - నవంబరు, 2021 |
| 9. | శనగ | 4,650-5,050 | ఫిబ్రవరి - మార్చి, 2022 |
| 10. | వేరుశనగ | 5,100-5,400 | అక్టోబర్ - నవంబరు, 2021 |
| 11. | బెల్లం | 3,450-3,770 | నవంబరు - డిసెంబరు, 2021 |

**గమనిక :** పైన తెలిపిన ధరలను వివిధ పంటల ముఖ్య మార్కెట్లో గత 16 నుండి 28 సంవత్సరాల ధరలను విశ్లేషించి అంచనా వేయడం జరిగింది. పంట రకము, నాణ్యత, అంతర్జాతీయ ధరలు, ఎగుమతి లేదా దిగుమతి పరిమితుల మూలంగా లేదా ప్రస్తుత ప్రభుత్వ జోక్యం వల్ల రైతులకు శాశ్వత పంటల కొనుగోలు కేంద్రాల ద్వారా గిట్టుబాటు / మద్దతు ధర లభించే అవకాశం ఉన్నందున అంచనా ధరలలో మార్పు ఉండవచ్చును. కావున, భవిష్యత్తులో పంట ధరల మార్పునకు ఈ కేంద్రం ఏ విధమైన బాధ్యత వహించదు.

## ఖరీఫ్ 2021 పంటల ప్రణాళిక :

ఖరీఫ్‌లో సరైన సమయంలో ఋతుపవనాలు ప్రవేశించినట్లయితే పట్టిక.3 లో నేల స్వభావాన్ని బట్టి ఏ ఏ పంటలు ఎప్పటివరకు విత్తుకొనవచ్చునో వివరించబడినది. ఋతుపవనాల రాక ఆలస్యమై ప్రధాన పంటలు విత్తుకొనలేని పరిస్థితులలో ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఎప్పటికప్పుడు విడుదల చేసే ప్రత్యామ్నాయ పంటల ప్రణాళికను పరిగణనలోనికి తీసుకొని పంటలను సాగు చేసుకోవాలి.

**పట్టిక 3 : రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో నేలల స్వభావం, పంటల సరళి మరియు విత్తు సమయం**

| రాయలసీమ | | | | కోస్తా ఆంధ్ర | | | |
|---|---|---|---|---|---|---|---|
| తేలిక నేలలు | | బరువు నేలలు | | తేలిక నేలలు | | బరువు నేలలు | |
| పంట | విత్తుటకు చివరి తేది | పంట | విత్తుటకు చివరి తేది | పంట | విత్తుటకు చివరి తేది | పంట | విత్తుటకు చివరి తేది |
| వేరుశనగ | జూలై 31 | జొన్న | జూలై 31 | చిరుధాన్యాలు | జూలై 15 | పెసలు | జూన్ 30 |
| పెసలు | జూన్ 30 | మాఘీ జొన్న | సెప్టెం-బరు 30 | సజ్జ | జూలై 15 | మినుము | జూలై మొదటి పక్షం |
| చిరుధాన్యాలు | జూలై 31 | ఆముదం | జూలై 31 | కొర్ర | జూలై 15 | సజ్జ, జొన్న, మొక్కజొన్న, రాగి | జూలై 31 |
| జొన్న | జూలై 31 | కంది | జూలై 31 | జొన్న | జూలై 15 | రాగి | జూలై 31 |
| కంది | జూలై 31 | కొర్ర, రాగి | ఆగష్టు 31 | | | | |
| ఆముదం | జూలై 31 | సజ్జ | జూలై 31 | రాగి | జూలై 31 | ప్రత్తి | ఆగష్టు మొదటి పక్షం |
| వేరుశనగ + కంది | జూలై 31 | ప్రత్తి | జూలై 31 | కంది | జూలై 31 | మినుము/పెసర/ సోయాచిక్కుడు+కంది | జూలై 31 |
| వేరుశనగ + సజ్జ | జూలై 31 | కొర్ర + సజ్జ | జూన్ 30 | పెసలు | జూన్ 30 | మినుము/పెసర/ సోయాచిక్కుడు+ప్రత్తి | జూలై 31 |
| వేరుశనగ + ఆముదం | జూలై 31 | పెసర, మినుము | జూలై 15 | ప్రత్తి | జూలై 31 | ప్రత్తి + కంది | ఆగష్టు మొదటి పక్షం |

**మార్కెట్ ధరల సమాచారం మరియు వాతావరణాధారిత వ్యవసాయ సలహాల గురించి సంప్రదించాల్సిన చిరునామా :**


**డా॥ వై. పద్మలత**
అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రిసర్చ్,
ఆర్.ఎ.ఆర్.ఎస్., లాం.

**డా॥ టి. ప్రతిమ**
ప్రధాన శాస్త్రవేత్త (అగ్రానమి),
ఆర్.ఎ.ఆర్.ఎస్., తిరుపతి.

**డా॥ జి. రఘునాథ రెడ్డి**
ప్రధాన శాస్త్రవేత్త (ఎకానమిక్స్),
ఆర్.ఎ.ఆర్.ఎస్., లాం.

**డా॥ కె. అశోక్ కుమార్**
సీనియర్ శాస్త్రవేత్త (అగ్రానమి),
ఎ.ఆర్.ఎస్., అనంతపురము.